ప్రజాశక్తి
బుధవారం 29 నవంబర్ 2023
5
శ్రీ సత్యసాయి

పూలే చిత్రపటం వద్ద అధికారుల నివాళి

వాల్టా... ఉల్టా...

యథేచ్ఛగా చెట్ల నరికివేత

కనుమరుగవుతున్న అటవీసంపద

పట్టించుకోని రెవెన్యూ, అటవీ శాఖలు

ట్రాక్టర్‌ద్వారా తరలుతున్న కలప

ప్రభుత్వ స్థలాల్లో ఏపుగా పెరిగిన చెట్లతో పాటు రైతులు పెంచుకున్న చెట్లు సైతం అక్రమార్కులు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవటం లేదు. వృక్ష సంపద రోజురోజుకు తరిగిపోతుంది. వన సంరక్షణే ధ్యేయంగా నర్సరీలలో మొక్కలు పెంచేందుకు ఉపయోగించే ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. ప్రభుత్వ, అటవీ బీడు భూముల్లో మొక్కలు నాటడానికి ప్రభుత్వ ధనం కోట్ల రూపాయలు ఏటా వెచ్చించినప్పటికీ ప్రయోజనం శూన్యమే అవుతోంది. ప్రకృతిని, వృక్ష సంపదను కాపాడటానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వాల్టా చట్టం ఉల్టా అవుతోంది.

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా అటవీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన వాల్టా చట్టం ఉల్టా అవుతోంది. కలప అక్రమ రవాణాను అదుపు చేయాలని ప్రభుత్వం చెబుతుంటే అటవీశాఖ అధికారులు మాత్రం స్మగ్లర్ల ఆటను మరింత ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చెక్‌పోస్టులు దాటి కలప అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడనిప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలతో పాటు లేపాక్షిలో ఉన్నా పరిశ్రమల నిర్వాహకులు యధేచ్ఛగా పరిశ్రమల్లో ఉన్నా బాయిలర్లకు కలప అక్రమ రవాణ చేయించుకునిఉపయోగిస్తున్నారు. ఈ విషయం తెలిసినప్పటికి అటవీ శాఖ అధికారులు పట్టించుకోవటం లేదు. ఈ విషయంలో అధికారుల చిత్తశుద్ధిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్ని ఆధారాలతో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికి చర్యలు తీసుకోవడం పక్కన పెడితే, ఏ ఒక్కరికి కనీసం నోటీసులు సైతం ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ట్రాక్టర్ల ద్వారా పరిశ్రమలకు తరలిస్తున్న కలప

నేలకూలుతున్న భారీ వృక్షాలు

అక్రమార్కుల స్వార్థానికి భారీ వృక్షాలు నేలకూలుతున్నాయి. శతాబ్దాల కాలం నాటి అతి పెద్ద చెట్లను సైతం అక్రమార్కులు దుంగలు నరికి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఇది గమనించిన కొందరు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా వారు ఆలస్యంగా వచ్చి చెట్లను లెక్కించి ట్రాక్టర్ లోడుకు రూ.7,500లు కట్టించుకుని రసీదు ఇచ్చి విడిచిపెడుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. వాస్తవానికి ఒక టన్నుకు రూ.17వేలు జరిమానా వేసి ట్రాక్టర్ సీజ్ చేయాల్సి ఉంది. దీనిని జిల్లా అటవీ శాఖ అధికారి పరిశీలన చేసి అదనంగా జరిమాన వేయాల్సి ఉంది. అయితే తూతూ మంత్రంగా జరిమాన వేసి వెంటనే ట్రాక్టర్లను పంపుతున్నారు. ఇలా అక్రమంగా కలపను తరలిస్తున్న ప్రతిసారి అటవీశాఖ అధికారులు చూసీచూడనట్లు వదిలేయడంతో అక్రమార్కులు రెచ్చిపోతూ దొరికినంత దోచుకుంటున్నారు. మామూళ్ల తీసుకుంటూ వారిని విడిచిపెట్టేస్తున్నారని కూడా ప్రజలు అధికారులపై ఆరోపణలు చేస్తున్నారు.

చెట్లకు రక్షణ ఏదీ..?

భారీగా చెట్లను నరికి వేయడం వలన చెట్ల పరిరక్షణ కరువైంది. దీని వలన పచ్చదనం, ప్రాణవాయువు తగ్గిపోతోంది. కాలుష్యం పెరిగి వాతావరణ సమతుల్యం దెబ్బతింటోంది. లేపాక్షి, చిలమత్తూరు, మడకశిర, సోమందేపల్లి తదితర ప్రాంతాలలో అటవీ ప్రాంతం ఎక్కువ విస్తీర్ణంలో ఉంది. ఇక్కడి చెట్లను విపరీతంగా నరికి తరలించడం వలన అడవుల విస్తీర్ణం తగ్గిపోతోంది. ఇక్కడ ఉన్న అడవి జంతువులు పల్లెలు, పట్టణాల్లోకి వచ్చే ప్రమాదం లేకపోలేదు. ప్రస్తుత కాలంలోనే అడవి జంతువులు ప్రధాన రహదారులు, గ్రామాలు, పట్టణాల్లోకి వచ్చి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇక అడవులను పూర్తిగా నిర్వీర్యం అయితే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నరివేసిన చెట్టు మొదలు

అటవీ శాఖలో అక్రమాలు

చట్టాల్లో ఉన్నా లొసుగులను ఉపయోగించుకుని అటవీశాఖ అధికారులు కొంత మంది అక్రమార్కులకు అండగా నిలుస్తూ జేబులు నింపుకునే పనిలో పడ్డారనే ఆరోపణలు వినపడుతున్నాయి. కలప అక్రమ రవాణాను అదాయ వనరుగా మల్చుకుని దొరికినంత దోచుకుంటున్నారన్న విమర్శలున్నాయి. చెక్‌పోస్ట్‌లు ఉన్నా అవి నామమాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అటవి, రెవెన్యూ శాఖల చేతిలో ఉల్టా పడ్డ వాల్టా

పరిశ్రమలు, టింబర్స్ సామిల్లు, ఇటీక బట్టీల వారు చెట్ల దుంగలు, శతాబ్దాల కాలం నాటి చెట్లను తెగనరికి నిర్భయంగా ప్రధాన రహదారుల గుండా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా చెక్‌పోస్టుల వద్ద అధికారులు, అటవీశాఖ, రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

స్పందించని ఉన్నత అధికారులు

హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండలం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల వ్యాప్తంగా ఫలాలు ఇచ్చే చెట్లతో పాటు నీడనిచ్చే చెట్లను సైతం అక్రమార్కులు తెగనరకి అక్రమంగా తరలిస్తున్నప్పటికి ఉన్నతాధికారుల్లో కనీస స్పందన లేదు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెక్‌పోస్టులు ఉన్నప్పటికి నామ మాత్రంగానే తనిఖీలు చేస్తున్నారు. అక్రమంగా కలపను రవాణా చేస్తున్నా, అడవులు హరిస్తున్నా సంబంధిత ఉన్నతాధికారులు పట్టీపట్టనట్లు వ్యవహించడం దారుణం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రమత్తును వీడి వృక్ష సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

డిఆర్‌ఒ కొండయ్య

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

అట్టడుగు వర్గాల ప్రజలకు జ్యోతిరావు పూలే ఎన్నో సేవలు అందించారని ఆయన జీవితం ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ కొండయ్య మాట్లాడుతూ అట్టడుగు ప్రజల అభివృద్ధికి, మహిళల స్థితిగతులను మెరుగుపరచడానికి, విద్యావ్యాప్తికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. చదువు లేకపోవడం వల్ల జరిగే అనర్థాలపై ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారన్నారు. బాలికల విద్యతోపాటు కుల వ్యవస్థను వ్యతిరేకించి సమసమాజ స్థాపనకు ఆనాడే కృషిచేసిన గొప్ప మహినీయుడని అని తెలిపారు. దోపిడీ వ్యవస్థ నుంచి అట్టడుగు ప్రజలను అంటరాని వారిని విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం అధికారి నిర్మల జ్యోతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్య అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజ అభివృద్ధికి పాటుపడాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం సాధికారిక అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి చేతన్

కొత్త ఓటరు జాబితా సిద్ధం చేయాలి : జెసి

ప్రజాశక్తి-హిందూపురం

ఓటరు జాబితాలో క్లైమ్, ఆక్షేపణలపై త్వరితగతిన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆన్‌లైన్ దరఖాస్తులను లాగిన్ నుంచి క్లియర్ చేయాలని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ చేతన్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సిమిలర్ ఎంట్రీల్లో ఓటరు వారికి కావాల్సిన దానిని ఉంచుకుని మిలిగిన ఓట్లను డిలీట్ చేసుకోవచ్చు అన్నారు. అనంతరం 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇవిఎం డిస్ట్రిబ్యూషన్ కౌంటర్, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం ఎంజిఎం పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు తహశీల్దార్లు స్వర్ణలత, బాబు, నాగరాజు, ఎంపిడిఒ నరేంద్ర, సెరికల్చర్ ఎడి సురేష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గుండుమల తిప్పేస్వామి, తదితరులు

బిసిల ద్రోహి సిఎం జగన్ : టిడిపి

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు అన్ని రంగాల్లో ద్రోహం చేస్తున్న సిఎం జగన్‌కు బుద్ధి చెప్పా లని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వారు 'బిసిల వెన్ను విరిసిన జగన్‌రెడ్డి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తితిదే ఛైర్మన్ పదవికి బిసిలు పనికిరారా అని ప్రశ్నించారు. బిసి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం, ఆదరణ లాంటి 30కి పైగా సంక్షేమ పథకాల రద్దు, బిసి రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గింపు, అనేక రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుంద న్నారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జా చేశారని, అందులో అత్యధిక భాగం బిసిలవే అన్నారు. 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. 1000 బిసి భవనాలు, 887 కమిటీ హాళ్ల నిర్మాణం నిలిపేశారని మండిపడ్డారు. నియోజకవర్గంలో 3 బిసి గురుకుల కళాశాల, పాఠశాల భవనాల నిర్మాణం ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, లక్ష్మీనరసప్ప, కృష్ణమూర్తి, రవికుమార్, రవీంద్రరెడ్డి, శ్రీనివాస్, పాండురంగప్ప, చంద్రనాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

అభివృద్ధే సిఎం జగన్, వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గట్లు సమీపంలో ముత్యాలచెరువులో నూతనంగా నిర్మించి న సబ్‌స్టేషన్‌ను మంగళవారం సిఎం జగన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఎమ్మెల్యే, అతిథిగా కలెక్టర్ అరుణ్‌బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 4 సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటికే మల్లమీద పల్లిలో ప్రారంభించగా, నేడు ముత్యాలచెరువులో ప్రారంభిస్తున్నామన్నారు. త్వరలోనే మిగిలిన సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తా మన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వంశీకృష్ణ, ట్రాన్స్‌కో డిఇ మోజేస్, ఎడి శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, కలెక్టర్ అరుణ్‌బాబు, తదితరులు

పారదర్శకంగా ఓటరు జాబితా

జిల్లా ఎన్నికల పరిశీలకులు మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఓటర్ల జాబితాలోని సవరణలకు పక్కా రికార్డులు నిర్వహించాలని పారదర్శకతతో ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇఆర్‌ఒ, ఎఇఆర్‌ఒలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఒ కొండయ్య, స్వీప్ అధికారి శివ రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణలకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావు ఇవ్వకుండా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను వంద శాతం పాటిస్తూ ఓటర్ల జాబితా ఎలాంటి తప్పులు లేకుండా రూపొందించాలన్నారు. నిబంధనలు పాటించకుంటే ఇటీవల ఇద్దరు అధికారులను కూడా సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఇది మొదటి సమావేశమేనని వచ్చే సమావేశాల్లో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలిస్తామని చెప్పారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని పెండింగ్ లో పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు నిబంధనలు ప్రకారం పూర్తి చేయాలన్నారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు ప్రత్యేక చర్యలు తీసుకుని ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా ఫారం 6, 7, 8, ల పెండింగులు ఇతర ప్రక్రియ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విధి విధానాల మేరకు జిల్లాలో ఓటర్ల తుది జాబితాలో ప్రణాళికబద్ధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. బిఎల్‌ఒలు సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో తొలగింపులు నమోదుపై తగిన ఆధారాలతో రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే తప్పుడు సమాచారము ఫిర్యాదులు అందిస్తే ప్రజా ప్రాతినిత్య చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. 18 సంవత్సరాల నిండిన వారి ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి అన్ని వివరాలు తెలియజేస్తున్నామన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దండి : ఇటీవల విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక తప్పిదాలు ఉన్నాయని వాటిని పారదర్శకంగా సరిదిద్దాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ కోరారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు దొంగ ఓటర్లు తొలగింపులపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బిఎల్‌ఒలు అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితా ఎక్కడ ప్రదర్శించలేదన్నారు. జిల్లాలో దొంగ ఓట్లు వేలకొద్దీ చేర్పించారన్నారు. చనిపోయిన వారి పేర్లు తొలగించ లేదన్నారు. అలాంటి పేర్లు వేలకొద్దీ ఉన్నాయన్నారు. వలస కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వారి ఓట్లను తొలగిస్తున్నారే తప్ప ఎక్కడ పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించలేదన్నారు. అధికారులు ఓటర్ల గణాంక వివరాలు చెబుతున్నారే తప్ప తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్ట్ ను సరిదిద్దాలన్న ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా అధికారులు నడుచుకోవడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇప్పటికైనా తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రంగారెడ్డి, బిజెపి బిఎస్‌ఎన్ రాజు, కాంగ్రెస్ గౌస్‌బాషా, జనసేన అబ్దుల్లా, ఆర్డీవోలు వంశీకృష్ణ, రమేష్ రెడ్డి, భాగ్యరేఖతో పాటు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

బిసిల వ్యతిరేకి వైసిపి : కందికుంట

ప్రజాశక్తి-కదిరి టౌన్

వైసిపి ప్రభుత్వం బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుందే తప్ప వారికి గుర్తింపు ఇవ్వలేదని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. పట్టణంలోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి అయిన ద్వారకా తిరుమలరావును కాదని తన సామాజిక వర్గానికి చెందిన జూనియర్ అధికారిని రాష్ట్ర డిజిపిగా ఎంపిక చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేస్తే వాటిని సైతం పక్కదారి పట్టించారని, బిసి కులాలకు చెందిన 14 లక్షల ఎకరాలను కాజేశారని ఆరోపించారు. బిసిలపై దాడులు అధికమయ్యాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి బిసిలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

నేడు నల్లమాడలో 'జగనన్నకు చెబుదాం' : కలెక్టర్

పుట్టపర్తి క్రైమ్ : నల్లమాడలో బుధవారం(నేడు) 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నల్లమాడ ఆర్‌డిటి కార్యాలయంలో ఉదయం 9:30 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామని, జిల్లా, మండల అధికారులు పాల్గొంటారన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పాడి ఆవుల కొనుగోలుకు వడ్డీ లేని రుణం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పాడి ఆవులు కొనుగోలు చేసేందుకు మంగళవారం ప్రభాత్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 30 మంది గ్రామీణ నిరుపేద మహిళలకు వడ్డీ లేని రుణం రూ. 50వేల చొప్పున అందజేశారు. సొసైటీ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి ఎస్‌ఎస్‌జిపిఎస్ శ్రీసాయి గ్రామీణ పాడి సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటగారిపల్లి, బీడుపల్లి, కొత్తచెరువు మండలం లోని బండ్లపల్లిలో ఒక్కో గ్రామంలో పది మందికి మొత్తం రూ. 15,00,000 చెక్కులను శ్రీసత్యసాయి విదేశీ భక్తులు మోనిక అన్నా ముల్లర్, ఎంజెలా డిక్సన్, గ్లోరియా చేతుల మీదుగా అందజేశారు. వారు మాట్లాడుతూ రుణాన్ని ప్రతి నెలా రూ. 2500 ప్రకారం 20 నెలలు తిరిగి సక్రమంగా చెల్లించాలని, ఆ డబ్బులను తిరిగి వేరే గ్రామాల్లో మహిళా పాడి రైతులకు ఇస్తామని తెలిపారు. మంలో ఎస్‌ఎస్‌జిపిఎస్ సిబ్బంది నాగమణి, చిన్నమ్మ, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతగా అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు

ఐసిడిఎస్ పిడి లక్ష్మీకుమారి, డిఇఒ మీనాక్షి

ప్రజాశక్తి -పెనుకొండ

అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు నాణ్యతగా చేయించాలని జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.లక్ష్మీకుమారి ఆదేశించారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల లో మంగళ వారం సిడిపిఒ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ నాడు-నేడు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథులుగా పిడితో పాటు డిఇఒ మీనాక్షి పాల్గొన్నారు. పిడి మాట్లాడు తూ నాడు-నేడు ఫేస్-2లో మంజూరైన అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులను నాణ్యతగా చేయించాలన్నారు. సూపర్వైజర్లు, హెచ్ఎంలు, ఫీల్డ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. అంగ న్వాడీ స్థాయిలో తల్లుల కమిటీలు ఏర్పాటు చేసి మరమ్మతుల పనులన్నీ కమిటీ ఆధ్వర్యంలో జరగాలన్నారు. తల్లుల కమిటీ కన్వీనర్గా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉంటారని, సభ్యులుగా ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళా సంరక్షణ కార్యదర్శి, హెడ్మాస్టర్, అంగన్వాడీ కార్యకర్త, 2-4 ఏళ్ల పిల్లల తల్లులు ఉంటారన్నారు. డిఇఒ మాట్లాడుతూ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లా రీసోర్స్పర్సన్ జయచంద్ర, టిసిఎస్ రాము కమిటీ ఏర్పాటు, వారి వారి బాధ్యతలు, బడ్జెట్ మంజూరు, రిజిస్టర్ నిర్వహణ, టెక్నికల్ విధానంపైప శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 సుధాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం.సుజాతమ్మ, అనురాధ, పుష్పలత, ఎర్రమ్మ, పెనుకొండ, రొద్దం మండలాల ఇంజినీరింగ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

చంద్రబాబుతోనే ఎపికి భవిష్యత్తు : గుండుమల

ప్రజాశక్తి-మడకశిర

సిఎం జగన్ నమ్మించి ప్రజలను మోసం చేశారు, చంద్రబాబుతోనే ఎపికి బంగారు భవిష్యత్తు అని నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి గుండు మల తిప్పేస్వామి తెలిపారు. పట్టణ పరిధిలోని శివపురం వార్డుల్లో మంగళవారం గుండుమల జనసేనపార్టీ నాయకులతో కలిసి 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'పై ప్రచారం చేశారు. ముందు గా శివపురంలో టిడిపి జెండాను ఆవిష్కరించి అనం తరం ఇంటింటికీ వెళ్లి మేనిఫె స్టోను వివరించారు. భవిష్యత్ తరాలను కూడా పూర్తిగా నాశనం చేసేలా వైసిపి పాలన కొనసాగుతుంద న్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, భక్తర్ సాబ్, పుల్లయ్య, సన్నీరప్ప, రామాంజనేయులు, నాగరాజు, కృష్ణమూర్తి, మల్లికార్జున, ఓబన్న, తిమ్మరాజు, రవీంద్రారెడ్డి, గిరి, కంబలపల్లి శ్రీనివాస్, నరసింహారెడ్డి, క్రిష్టప్ప, మార్కెట్ బాబు, రమేష్, గంగాధరప్ప, శంకర్, అంజి, కాటప్ప, అసిదుల్లా, ఓంప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

గ్రామ వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి-ధర్మవరంటౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణ ఇస్తారని ఎంఇఒ రాజేశ్వరి, ఎంఇఒ-2 గోపాల్నాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ మంగళవారం రూరల్ నుంచి 70 మంది అర్బన్ నుంచి 190 మంది వాలంటీర్లకు 'ఆడుదాం ఆంధ్ర'పై శిక్షణ ఇచ్చారు. క్రీడాకారులు ఆటలు ఆడే సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌజన్యకుమారి, ఎఒ నబి రసూల్, జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి అంజన్న, మున్సిపల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్బరాయుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర, ఇతర పిడిఒలు రఘు, కల్పలత, సరళ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒలు రాజేశ్వరి, గోపాల్ నాయక్

ఎయిడ్స్పై అవగాహన

మడకశిర రూరల్ : ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని చేపలేటి గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఒఆర్డబ్ల్యు పద్మావతి హెచ్ఐవి నివారణ జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఫోర్డ్ ఎన్జీవో మూర్తి పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పునస్కరించుకొని జనజాగృతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వీవర్స్ కాలనీలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. అలాగే గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో నీరజ, ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

'పురం'లో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా వైసిపి ర్యాలీ

హిందూపురం : ఎమ్మెల్యే బాలకృష్ణకు వ్యతిరేకంగా మంగళవారం వైసిపి ఇన్ఛార్జి దీపిక ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినులు స్థానిక ఆర్అండ్బి అతిథి గృహం నుంచి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ బాలకృష్ణ డౌన్ డౌన్, గో బ్యాక్ అంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. దీపిక మాట్లాడుతూ బాధ్యత గల ఎమ్మెల్యే, సినీ నటుడు అయిన బాలయ్య మాట్లాడే తీరు సరికాదంటూ తప్పుపట్టారు.

తనిఖీల పేరుతో వేధిస్తున్నారు : గుత్తేదారులు

ముదిగుబ్బ : 'ఉపాధి' హామీ చట్టం ద్వారా నిర్మించిన సీసీ రోడ్ల బకాయి బిల్లులు పూర్తిగా చెల్లించకపోగా అధికారులు తనిఖీల పేరుతో వేధిస్తున్నారని గుత్తేదారులు లింగానాయుడు, దేవేంద్రనాథ్రెడ్డి, నారాయణస్వామి, రామ్మోహన్ వాపోయారు. పట్టణంలో మంగళవారం వారు సమావేశమై మాట్లాడారు. 2018-19లో మండల పరిధిలోని పెద్దచిగిళ్లరేవు, దొరిగిల్లు, ఈదులపల్లి, భూదానం పల్లి, గుంజేపల్లి, మంగళమడక పంచాయతీల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేశామన్నారు. తప్పని పరిస్థితిలో కోర్టును ఆశ్రయించగా అధికారులు పనుల నాణ్యత, కొలతలు, తదితర వివరాలను పరిశీలించిన అనంతరం 80శాతం బిల్లులు మంజూరయ్యాయన్నారు. మిగిలిన 20 శాతం నిధులు నిధులు, వడ్డీ సొమ్ము చెల్లించాల్సి ఉందన్నారు. ఈ తరుణంలో తనిఖీల పేరిట క్వాలిటీ కంట్రో లర్, ఇంజినీరింగ్ అధికారులు పనుల తనిఖీకి వస్తున్నట్లు నోటి మాటగా సమాచారం ఇవ్వడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి క్వాలిటీ కంట్రోలర్ అధికారి నాగశేఖర్, ఎఇలు జగదీష్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, మండల ఇంజినీర్ రవీంద్ర, పండరీనాథ్ హాజరయ్యారు.

సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి కృషి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి సిఇఒలు కృషి చేయాలని సహకార సంఘాల అభివృద్ధి ప్రిన్సిపల్ శ్రీనివాసులు సూచించారు. రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ సౌజన్యంతో రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం అనంత పురం ఆధ్వర్యంలో మంగళవారం పుట్టపర్తి ఎడిసిసి బ్యాంకులో సంఘాల ముఖ్య కార్యనిర్వహణ అధికారులకు శిక్షణ ఇచ్చారు. శ్రీనివాసులు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులతో పాటు చిరు వ్యాపారులను ప్రోత్సహించాలన్నారు. సహకార సంఘాల పరిధిలో ఉన్న వనరులను ఉపయోగించు కుని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార సంఘాల ద్వారా యువతకు ఉపాధి కల్పించినప్పుడే లక్ష్యం నెరవేరుతుందన్నారు. సభాధ్యక్షులుగా ఎస్ఎల్ రాజారెడ్డి వ్యవహరించారు. సమావేశంలో సబ్ డివిజనల్ సహకార అధికారి వన్నూరుస్వామి, నరసింహారెడ్డి, సిఇఒలు, యూనియన్ నాయకులు బి.ప్రతాప్రెడ్డి, కె.రామాంజనేయులు, ఎ.రవిశంకర్రెడ్డి, సురేఖరాణి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని నియోజకవర్గ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో ఓట్ల తొలగింపునకు సంబంధించి ఆధారాలను విడుదల చేశారు. టిడిపి వారివే కాకుండా గతంలో వైసిపికి ఓట్లు వేసి ఇప్పుడు ఇబ్బందిపడుతున్న వారివి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడావారే ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. కావున ప్రతి ఓటరూ తమ ఓటు ఉందో లేదో చూసుకోవాలని సూచించారు. మల్లేపల్లి పంచాయతీలో 500 ఓట్లు తొలగించడంపై ఆర్డిఒకి ఫిర్యాదు చేయగా ఏడాది తరువాత కూడా ఆయన తెలియదని సమాధానం చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా అవసరమైతే హైకోర్టులో ప్రయివేటు కేసులు వేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, నాగూర్హుస్సేన్, పురుషోత్తంగౌడ్, గొట్లూరు శీన, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్కుమార్, మాధవరెడ్డి, అత్తార్ రహీం, గోసల శ్రీరాములు, విజయ్సారథి, చిగిచెర్ల రాఘవరెడ్డి, ఇర్షాద్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : ఉప్పలపాడులో వృద్ధుడితో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

టిడిపి విజయాన్ని ఆపలేరు

ముదిగుబ్బ : రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని పరిటాల శ్రీరామ్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు వారి సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. యువగళం ప్రారంభంతో పార్టీలోని యూత్లో మళ్లీ ఊపు వచ్చిందన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో విభాగాలను తనఖీ చేస్తున్న ఛైర్పర్సన్ ఇంద్రజ

ప్రజలకు నాణ్యమైన సేవలందించండి

హిందూపురం : మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ ఇంద్రజ సూచించారు. ఆమె మంగళవారం వివిధ విభాగాలను సందర్శించి రికార్డులను తనఖీ చేశారు. సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు.

నూతన భవనంలోకి ఎపిజిబి

హిందూపురం : పట్టణంలోని రైల్వే రోడ్డులో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును ఎంఎఫ్ రోడ్డులోని కొత్త భవనంలోకి మార్చను న్నట్లు బ్రాంచ్ మేనేజర్ హరీష్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛైర్మన్ రాకేష్ కశ్యప్, రీజినల్ మేనేజర్ రవీంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. రుణ విస్తరణ ప్రోగ్రాం ఉంటుందని, ఖాతాదారులతో పాటు, గృహ, వాహన, విద్య, వ్యాపార, రుణాల కోసం హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే బాలయ్య భార్యకు సన్మానం

లేపాక్షి : మండల పరిధిలోని గోపిందేవరపల్లి గ్రామంలో వెలిసిన తులసమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సొంత డబ్బులతో రథం వితరణ చేసినందుకు మంగళవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, క్రిష్టప్ప, మారేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపార సంఘం టెక్స్టైల్స్ అండ్ రెడీమేడ్ నూతన కమిటీ

వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వస్త్ర వ్యాపార సంఘం(టెక్స్టైల్స్ రెడీమేడ్) అభివృద్ధికి పాటుపడతామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు. పట్టణంలోని ప్రెస్క్లబ్లో మంగళవారం వారు సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మవరం వస్త్ర వ్యాపార సంఘం టెక్స్టైల్స్ రెడీమేడ్ నూతన కమిటీ అధ్యక్షులుగా కోటి వెంకటేష్, గౌరవాధ్యక్షులుగా బి.చలపతి, బిఎం.బాషా, ఉపాధ్యక్షులుగా జి.ధనుంజయ ఎన్.రాము, కార్యదర్శిగా డి.మురళి, కోశాధికారిగా ఆర్.సుధాకర్, ఎల్.శ్రీనాథ్, లీగల్ అడ్వైజర్గా న్యాయవాది కెసి.చంద్రమౌళి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

యుటిఎఫ్ పట్టణ శాఖ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ధర్మవరం పట్టణ శాఖ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. పట్టణంలోని 7వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సాయంత్రం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధనకు పోరాడుతోంది ఒక్క యుటిఎఫ్ మాత్రమే అన్నారు. పట్టణ శాఖ అధ్యక్షుడిగా జింకా హరికృష్ణ, ప్రధానకార్యదర్శిగా పోసా సాయిగణేశ్, గౌరవాధ్యక్షులుగా రామకృష్ణనాయక్, ఉపాధ్యక్షులుగా నాగేంద్రమ్మ, ఆంజనేయులు, కోశాధికారిగా రామాంజనేయులు, జిల్లా కౌన్సిలర్లుగా లక్ష్మమయ్య, కెజివి నాగిరెడ్డి, రాంప్రసాద్, మేరీవరకుమార్, ఆదిశేషుతో పాటు మండల కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు నాగేంద్రకుమార్, మున్సిపల్ ఉపాధ్యాయులు శ్రీదేవి, లతాదేవి, కృష్ణవేణి, రేష్మ, రవిశేఖర్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, గంగిరెడ్డి, ఇరాన్, అలి, ఇలియాజ్, బాలాజీ, యూనస్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నిందితునికి మూడేళ్ల జైలు

బుక్కపట్నం : పోక్సో కేసులో నిందితుడు బెస్త మహేష్కు మూడేళ్ల జైలు శిక్ష ఖరారైనట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. బుక్కపట్నంకు చెందిన మహేష్ 2021 మార్చి 6వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించగా ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు గమనించి పట్టుకునే లోపు పారిపోయాడు. బాలిక ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ నరేంద్రభూపతి పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసులో జడ్జి 8 మంది సాక్షులను విచారించి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 500 జరిమానా, బాలికకు రూ. లక్ష ఇవ్వాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుకట్రాక్టర్ సీజ్

మడకశిర రూరల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను మంగళవారం సెబ్ పోలీసులు మండల పరిధిలోని కల్లుమర్రి చెరువు వద్ద సీజ్ చేసి పోలీస్స్టేషన్లో అప్పగించారు. సెబ్ అధికారి భార్గవ్రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని గుంతలపల్లి నుంచి కల్లుమర్రికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను, 3 టన్నుల ఇసుకను స్వాధీనం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చోరీలను అరికట్టాలి

కొత్తచెరువు : మండల పరిధిలోని కొత్తదేవరపల్లి, పాతదేవరపల్లి, మారుకుంటపల్లి గ్రామాల సమీపంలోని వ్యవసాయ బోరు బావుల వద్ద రెండేళ్ల నుంచి వరుస చోరీలు జరుగుతున్నా యని, అరికట్టాలని మంగళవారం సిఐ రాగిరి రామయ్యకు రైతులు పోతిరెడ్డి అంజన్రెడ్డి, చెన్నారెడ్డి, నారాయణస్వామి, చిన్నపోతిరెడ్డి వినతి పత్రం అందజేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇప్పటికే 12 మంది రైతులకు సంబంధించి 360 మీటర్ల కేబుల్ వైరు, ఒక మోటార్ ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశారు.

తూనికలు, కొలతలపై అవగాహన

నల్లచెరువు : స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్ నిర్వాహకుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జడ్పి హైస్కూల్లో విద్యార్థులకు తూనికలు, కొలతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై తూనికలు, కొలతలపై వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, వాదలపల్లి, ఫకృద్దీన్ పాల్గొన్నారు.

బుక్కీపర్లకు శిక్షణ

మడకశిర : పట్టణంలోని చైతన్య మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏరియా కోఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు అధ్యక్షతన విఒఎలు, రైతు/మహిళా సంఘాల బుక్ కీపర్లకు పుస్తక నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాగరాజు మాట్లాడుతూ ఈ శిక్షణ 3 రోజులు కొనసాగుతుందన్నారు. పనిలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బంది ప్రాజెక్ట్ కార్యక్రమాలను అనుసరించి చిత్తశుద్ధితో పనిచేసి క్లస్టర్ పేరును జిల్లాలో అన్ని అంశాల్లో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

తలుపుల పిహెచ్సి వైద్యుడిగా అల్తాఫ్

తలుపుల : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ అల్తాఫ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యులు సల్మా, మున్వర్బాషా ఉన్నత చదువులకై వెళ్లగా వారి స్థానంలో అల్తాఫ్ వచ్చారు. ఆయన మాట్లాడుతూ అంకితభావం పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానన్నారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నూతన డాక్టర్కు వైద్య సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర'ను జయప్రదం చేద్దాం

బత్తలపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సిఎం జగన్ చేపట్టిన 'ఆడుదాం-ఆంధ్ర' కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేద్దామని ఎంపిపి బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఒ సాయిమనోహర్ అధ్యక్షతన వివిధ పాఠశాలల పిడిలు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎంపిపి మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని, ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అనంతరు పలు అంశాలపై పిడిలు, కార్యదర్యులకు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఎంఇఒలు చాముండేశ్వరి, సుధాకర్నాయర్, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

అనుమానితుల సమాచారమివ్వండి

బత్తలపల్లి : గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ పి.శ్రీనివాసులు సూచించారు. ఎస్ఐ సోమవారం అర్ధరాత్రి శిక్షణ డీఎస్పీ ఎవి.పృథ్వీతేజతో కలిసి పలు కాలనీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెట్రోలింగ్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది బందోబస్తుకు వెళ్లడంతో శిక్షణ డీఎస్పీతో కలిసి పర్యటించినట్లు తెలిపారు. చోరీలను అరికట్టాలంటే పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. మద్యం, జూదం,బెట్టింగ్ వల్ల నష్టపోయిన వారు చోరీలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని, వాటిని నిరోధించినప్పుడే చోరీలు తగ్గుతాయన్నారు.

పంటల పరిశీలన

బత్తలపల్లి : విదేశీ శాస్త్రవేత్తల బృందం మంగళవారం ఆర్వైఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విజయ్కుమార్ నేతృత్వంలో మండల పరిధిలోని గంటా పురం గ్రామంలో పర్యటించింది. వారు వివిధ పంటలను పరిశీలించి వ్యవసాయ పద్ధతులు, అంతర పంటలు, దిగుబడి, ఆదాయం, తదితర విషయాలపై ఆరా తీశారు. అనంతరం బత్తలపల్లిలోని భారతి మండల సమాఖ్య భవనంలో మండల సమాఖ్య సభ్యులతో సమా వేశం నిర్వహించారు. కార్యక్రమంలో జబీన్స్ డిపిఎం లక్ష్మానాయక్, సిబ్బంది సుధాకర్, సుకన్య, ఎపిఎం సుదర్శన్రాజు, సీసీలు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలని వినతి

చిలమత్తూరు : మండల పరిధిలోని మధురేపల్లి గ్రామానికి మొరంపల్లి నుంచి వేస్తున్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామస్థులు తహాశీల్దార్ నాగరాజుకి వినతిపత్రం అందజేశారు. ఇటీవల మొరంపల్లి నుంచి మధురేపల్లికి రోడ్డు మంజూరైంది. ఆ పనులు జరుగుతున్న సందర్భంగా కొందరు రైతులు తమ పొలాల్లో వదలమని వ్యతిరేకించారన్నారు. వెంటనే మ్యాప్ ప్రకారం రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

పూలే ఆశయాలను నెరవేరుద్దాం

ప్రజాశక్తి-మడకశిర

సమ సమాజం కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిబాపూలే అని ఎస్టియు అధ్యక్షులు టి.ఆదినారాయణ తెలిపారు. పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణం లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదినారా యణ మాట్లాడుతూ పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన కులాల విద్య కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కార్యక్ర మంలో నాయకులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : మండల పరిధిలోని జిల్లేడుకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం భూతన్న ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరియన్న, శ్రీనివాసులు, సునీత, ఇందిరమ్మ, లలితమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కాలేజీ సర్కిల్లో ఉన్న పూలే విగ్రహానికి బిసి ఉద్యోగుల సంఘం నాయకులు పూలమాలలు వేసినివాళు లర్పించారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, బలరా ముడు, యజ్ఞన్న, బికె.ముత్యాలప్ప, ఉరుకుందప్ప, నారాయణస్వామి, నాగభూషణం, శ్రీనివాసులు, ఆర్టీసీ నరసింహులు, శంకర్, శ్రీనివాస్, నాగరాజు, గోవిందు, పెద్దన్న, క్రిష్ణప్ప, శివ, వాసు, బాలయ్య, చంద్ర, ఓబులేశు పాల్గొన్నారు. పద్మావతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జగదీశ్, ప్రిన్సిపల్ మల్లికా ర్జున, అధ్యాపకులు రామాంజనేయులు, కావ్యశ్రీ, శ్రీనివాసులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చెన్నేకొత్తపల్లి : పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా యువత ముందుకు సాగాలని 'అందరివాడు' ఉత్సవ సొసైటీ సభ్యులు పిలుపునిచ్చారు. సొసైటీ ఆధ్వర్యంలో పూలే, బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ గౌరవ సలహాదారు ముత్యాలప్ప, ఉపాధ్యక్షుడు గంగాధర, ప్రధాన కార్యదర్శి సివి.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ శంకర్, ట్రెజరర్ రామకృష్ణ, ఇసి సభ్యులు జె.మురళి, బిసి హాస్టల్ వార్డెన్ నారాయణస్వామి, ఓబుళపతి, జి.ఓబులపతి, వెంకటంపల్లి సుబ్బరాయుడు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే శంకరనారాయణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు, హైకోర్ట్ న్యాయవాది శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్అండ్బి అతిథి గృహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటేశులు, చల్లాపల్లి ఈశ్వర్, రంగేపల్లి నాగరాజు, కార్యదర్శి రాంపురం రామాంజనేయులు, బిసి రమేష్, కమిటీ కోఆర్డినేటర్ ముడిమడుగు నరసింహులు, మరూతి, కొల్లప్ప, నాగరాజు, నరసింహులు, రామకృష్ణ, హనుమంతునాయక్, ఆంద్రీస్, మంకాలప్ప పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పట్టణంలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాధవనాయుడు, వెంకటరమణ, డివి.ఆంజనేయులు, ఆంజనేయులు, సూర్యనారా యణ, నరసింహులు, సోము, నీరుగంటి చంద్రశేఖ ర్, నంజప్ప, త్రివేంద్రనాయుడు, సుబ్రహ్మణ్యం, రెడ్డి వారి మంజునాథ్, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే దేశం, సమాజం, సమానత్వం, హక్కుల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరాములు, డాక్టర్ తిరుపతివేంద్ర, వెంకట్రాముడు, వెంకటస్వామి, వడ్డెర సంఘ నాయకుడు రమణ, మాల మనోహర్, శ్యామ్ సుందర్, శ్రీనివాసులు, సాకే రామాంజనేయులు, మల్లికార్జున, నాగిరెడ్డి, నాగేంద్ర, నారాయణ, రాజ ప్ప, టీచర్ నారాయణప్ప, నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం : సామాజిక అసమానత లపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, విద్యాప్రదాత పూలే అని నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి దీపిక కొనియాడారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేష్, కౌన్సి లర్లు నాగేంద్రబాబు, గిరి, మల్లికార్జున, నాయకులు మహేష్, కిరోసిన్ బాబు, మండల కన్వీనర్ రాము, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, కొటిపి బసిరెడ్డి, ప్రశాంత గౌడ్, వేణుగోపాల్రెడ్డి, శాంతమూర్తి, రహంతుల్లా, ఇనయతుల్లా, నాగమణి, సహేరాబాను, గిరీష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలేకి నివాళులర్పించారు.

మడకశిర : స్థానిక అమరాపురం బస్టాండ్లోని పూలే విగ్రహానికి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న, మడకశిర మండల అధ్యక్షులు వివిఎన్.మాలింగప్ప, ఉపాధ్యక్షులు వై.జోగప్ప, సీనియర్ నాయకులు సురేష్కుమార్, మహంతేష్, దేవరాజ్, ఎన్సి.వెంకటరాముడు, సూర్యప్రకాష్, లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మడకశిర: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న యుటిఎఫ్ నాయకులు

విస్తృతంగా 'వై ఎపి నీడ్స్ జగన్'

ప్రజాశక్తి-నల్లచెరువు

మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, వైసిపి మండల కన్వీనర్ బట్టి హైదర్ వలి, సర్పంచి యూసుఫ్, రాజప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని సోమయాజులపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైసిపి జెండాను ఎగురవేసి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి జగన్ రెండోసారి సిఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు ఎన్.అమీర్బాషా, రమేష్రెడ్డి, ఎంపిపి టి.జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పోరెడ్డి చంద్రశేఖర్రెడ్డి, భాస్కర్రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బి.రవీంద్రనాయక్, చలపతి, పామిడి మహమ్మద్ ఇక్బాల్, ప్రతాప్రెడ్డి, కె.హుస్సేన్ పీరా, వైవి. శంకర్నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బి.శ్రీనివాసులునాయక్, గోపాల్నాయక్, ఆంజనేయులునాయక్, పాల్గొన్నారు.

హిందూపురం: రాష్ట్రంలోని పేద ప్రజల బాగు కోసం మళ్లీ జగనే సిఎం కావాలని నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి దీపిక పేర్కొన్నారు. పట్టణంలోని కోట ఏరియా 28వ వార్డు సచివాలయం పరిధిలో కౌన్సిలర్ మల్లికార్జున అధ్యక్షతన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆమె సచివాలయం వద్ద వైసిపి జెండాను ఎగురవేసి, సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో శివశంకర్రెడ్డి, కవిత, డిష్ చాంద్, దాదు, సహేరాబాను, రఘురాం, శివన్న, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

మడకశిర : 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి స్థానిక సాయినగర్ సచివాలయం పరిధిలోని 17వ వార్డ్ రాజీవ్ గాంధీ సర్కిల్లో వైసిపి జెండాను ఆవిష్కరిం చారు. సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు రామిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తనయుడు జయరాజ్, పట్టణ అధ్యక్షులు పుట్ట కామప్ప, ఈశ్వర్(విక్రమ్), కౌన్సిలర్ సుభద్రనాగేంద్ర, కో ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, ఫకృద్దీన్, కదిరేపల్లి సర్పంచి మూర్తి, మంజునాథ్, బాలకృష్ణారెడ్డి, గోపి, అంజలి, రమేష్, నాగభూషణ్రెడ్డి, శ్రీనివాసులు, నరేష్రెడ్డి, రంగనాథ్, హనుమంతరెడ్డి, నగేష్, నవీన్, హరీష్, జబివుల్లా, నరసింహులు, రామచంద్రప్ప, అనిల్ పాల్గొన్నారు.

రొద్దం : మండల పరిధిలోని దొడగట్ట పంచాయతీ సచివాలయంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపిపి చంద్రశేఖర్ సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును, ఆ తర్వాత వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, ఇఒఆర్డి కేశవరెడ్డి, సర్పంచి వనజ, ఎంపిటిసి బాలాజీ, బి.నారాయణ రెడ్డి, రాజారెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, రవిశేఖర్రెడ్డి, సురేష్, ముత్యాలు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

లేపాక్షి : 'వై ఎపి నీడ్స్ జగన్'లో భాగంగా వైసిపి నాయకులు మండల పరిధిలోని కల్లూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో వార్డులో పర్యటించారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాణాల శ్రీనివాస్రెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, సర్పంచులు వసుంధరప్రభాకర్, ఆదినారాయణ, అగ్రిబోర్డు ఛైర్మన్ ప్రభాకర్గౌడ్, ఎంపిటిసి జెకె.ప్రభాకర్, తిప్పన్న, శ్యాంప్రసాద్రెడ్డి, ఇర్ఫాన్, రామాంజి, హనుమంతప్ప, రాము, గంగప్ప, శివశంకర్రెడ్డి, మంజునాథ్, అంజి, శంకరరెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల పరిధిలోని దేమకేతేపల్లిలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్ఛార్జి దీపిక పాల్గొన్నారు. తనకు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. తమ్మినాయనపల్లి గ్రామస్తుల వినతి మేరకు త్వర లోనే రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో ఎంపిపి పురుషోత్తమరెడ్డి, సర్పంచి ఈడిగ తిరుమలేష్, కన్వీనర్ ప్రభాకర్రెడ్డి, హనుమంతురెడ్డి, రాఘునాథ్రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మండల పరిధిలోని బుధనాంపల్లి సచివాలయంలో ఎంపిపి ఆదినారా యణయాదవ్ ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సివి.నారాయణరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, మల్లగుండ్ల భాస్కర్, వెంకటశివారెడ్డి, వెంగల్రెడ్డి, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : దేమకేతేపల్లిలో జగనన్న కిట్లు అందజేస్తున్న వైసిపి ఇన్ఛార్జి దీపిక